# మాసానాం మార్గశీర్షోహం

*Durgaprasad Varanasi*

This page uses Unicode. If your computer does not display Telugu script, please read and enjoy the pdf version. If you would like to set your computer up to display Telugu Unicode, please see help here

"మాసములను నేను మార్గశీర్ష" మనుచు

పార్థసారధీవు పలికి నావు!
మార్గశీర్షమందు మాయమ్మ కనినంత
ధన్యతముడ నైతి ధరణి నేను

మార్గశీర్ష బహుళ పక్ష చతుర్దశీ
ఉదయ కాల మందు నుద్భవించి
తల్లి తండ్రి గురులు నెల్ల వేళల గాంచ
ధన్యతముడ నైతి ధరణి నేను

కనక దుర్గమ్మ నన్నునా జనని కొసగ
ఆంధ్ర భూమాత తల్లియై ఆదరింప
తిరుమలేశుండు నొజ్జయై తెరువు నేర్ప
ధన్యతముడనైతిని నేడు ధరణి నేను.

ఎన్ని జన్మాల పుణ్యంబు నిట్టి పగిది
పుడమి జన్మించు సద్భాగ్య మొందితేను
సార్థకంబిల నాదైన జన్మమనగ
ధన్యతముడనైతిని నేడు ధరణి నేను.

Post your comments on this article